# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 340 | గురువారం, 07 ఆగస్ట్ 2025 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com




## రిజర్వేషన్లు ఇవ్వకపోతే మోడీని
# గద్దె దించుతాం

### రాష్ట్రపతి వద్ద నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లులు

**అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని ఆవేదన**

**రాహుల్ గాంధీ సూచనలతో కులగణన, 42%బీసీ కోటా సాధనలో కాంగ్రెస్ పోరాటం**

**బీసీ బిల్లును ఆమోదించకపోతే మోడీని గద్దె దింపుతాం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ఢిల్లీ, ప్రజాస్వరం :**

బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి కేంద్రంపై తీవ్రంగా మండిపడ్డారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, "బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే మోడీని గద్దె దించుతాం" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలని కోరుతూ, విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం వెంటనే ఆమోదించాలని రేవంత్ డిమాండ్ చేశారు. "బీసీ కోటా బిల్లులు కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్నాయి. నాలుగు నెలలుగా రాష్ట్రపతి దగ్గర కూడా ఈ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. అపాయింట్‌మెంట్ ఇవ్వమని కోరినా, రాష్ట్రపతి ఇప్పటివరకు సమయం కేటాయించలేదు," అని ఆయన విమర్శించారు. తెలంగాణలో కులగణన చేపట్టడం రాహుల్ గాంధీ సూచన మేరకే జరిగిందని రేవంత్ తెలిపారు. "రాహుల్ గాంధీ ఆశయం ప్రకారం 42 శాతం బీసీ కోటా బిల్లు తెచ్చాం. ఈ కోటా సాధించే వరకు పోరాటం కొనసాగిస్తాం," అని స్పష్టం చేశారు. కేంద్రం బిల్లులను మిగతా 2లో..

## బీసీల కోసం కాదు.. ముస్లింల కోసమే
# కాంగ్రెస్ ధర్నా!



**న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**

**ముస్లింల కోసమే కాంగ్రెస్ ధర్నా అంటున్న బండి**

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్ప.. బీసీల కోసం కానేకాదు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందన్నారు. మైనారిటీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటోందని, బీసీలను ఘోరంగా మోసం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం అని బండి సంజయ్ చెప్పారు. 'ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోంది. కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే. బీసీలకు 5 శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర ఇది. బీసీ ముసుగులో ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధం. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా?. ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?. రాష్ట్ర కేబినెట్‌లో, నామినేటెడ్ పదవులను ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా?. లోక్ సభ మిగతా 2లో..

# రేవంత్.. ముందు భాష మార్చుకో

**ఓడ దాటే వరకు ఓడ మల్లన్న దాటిన తర్వాత బోడ మల్లన్న**

**అందరం కలిస్తేనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది**

**సీఎం రేవంత్‌పై రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మరోసారి కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. సీఎం ప్రతిపక్షాలను తిట్టడం మానేసి ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా విషయంలో ఓడ దాటే వరకు ఓడ మల్లన్న.. ఓడ దాటిన తర్వాత బోడ మల్లన్న అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ తన భాష మార్చుకోవాలని సూచించారు. మరో మూడున్నరేళ్లు మిగతా 2లో..



## వారే డాక్టర్ నమ్రత టార్గెట్!

**ముగిసిన డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ**

**సృష్టి కేసులో సంచలన విషయాలు..**

**పేదరికంలో ఉన్న భార్యాభర్తలే డాక్టర్ నమ్రత టార్గెట్**

02

## ఢిల్లీలో దొంగ దీక్షలు కాదు.. నిజమైన దీక్షలు చేయాలి!

**ఘనంగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపన దినోత్సవం**

**ప్రొఫెసర్ జయ శంకర్ చిత్రపటానికి నివాళి**

**ఉట్టి ఉట్టి ధర్నాలు చేయడం కాదు**

**బీసీల కోసం జాగృతి కార్యాచరణ సిద్ధం చేస్తుంది**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు కాదు.. నిజమైన దీక్షలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి ఉట్టి ఉట్టి దర్నాలు చేయడం కాదని ఎద్దేవా చేశారు. బీసీల కోసం తాము 72 గంటల పాటు దీక్షకు పూనుకున్నాం అని, కోర్టు నుంచి పర్మిషన్ రాలేదన్నారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. నేడు తెలంగాణ జాగృతి వ్యవస్థాపన దినోత్సవం. ఈ సందర్భంగా మిగతా 2లో..




## కమిషన్లు కోర్టులు కావు

**665 పేజీల నివేదికను 60 పేజీలకు కుదించిన కాంగ్రెస్**

**సంస్థల సమగ్రతపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కి లేదు**

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

02



## యూట్యూబ్‌లో చూసి భర్త హత్యకు భార్య ప్లాన్..

02

**మద్యం తాగించి, చెవిలో గడ్డిమందు పోసి..!**

**భర్తల పాలిట మృత్యువుగా భార్యలు**

**పక్కాగా స్కెచ్ వేసి హత్య చేస్తున్న భార్యలు**

**యూట్యూబ్‌లో వీడియోస్ చూసి ప్రియుడితో హత్య**

## రేవంత్ రెడ్డి నిర్ణయంతో మోడీనే పరేషాన్

**రేవంత్ రెడ్డి మొనగాడు.. దమ్మెంటేనే ఇలాంటి నిర్ణయం తీసుకోగలడు**

**రాహుల్ గాంధీ కలను ముందుకు తీసుకెళ్తున్న రేవంత్**

**బీసీ బిల్లులపై కేంద్రంపై మండిపాటు**

**బీజేపీపై విమర్శలు.. రిజర్వేషన్లు సాధించే వరకు వెనక్కి తగ్గం**

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ మహా ధర్నాలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయం వల్ల కేవలం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాత్రమే కాకుండా, ప్రధానమంత్రి మోడీనే పరేషాన్‌లో ఉన్నాడని ఆయన అన్నారు. మహేష్ గౌడ్ మాట్లాడుతూ, "సహసోపేత నిర్ణయం తీసుకోవాలంటే దమ్ము ధైర్యం ఉండాలి. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. సపోర్ట్ చేయలేక, తిరస్కరించలేక మోడీ ముస్లింల అంశాన్ని ముందుకు తెస్తున్నాడు" అని వ్యాఖ్యానించారు. "రాహుల్ గాంధీ ఆశయానికి బీసీలు రుణపడి ఉండాలి. ఆయన కలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మిగతా 2లో..





02

## మీ డ్రామా అట్టర్ ఫ్లాప్..

**ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ దొంగదీక్ష**

**కూతవేటు దూరంలో ఉండి రాహుల్ ఎందుకు రాలేదు**

**బీసీ ధర్నాపై మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు**



02

## జయశంకర్ స్ఫూర్తి తెలంగాణకు కీర్తి

**ఆయనొక స్వరాష్ట్ర కాంక్షను రగిలించిన ఉద్యమ జ్వాల**

**జయశంకర్ సిద్ధాంతం స్ఫూర్తితో కేసీఆర్ పదేళ్ల అధ్భుత పాలన**

**జయశంకర్ ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు, తెలంగాణకు మళ్లీ పాట్లు**

**బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఘననివాళి**



# వారే డాక్టర్ నమ్రత టార్గెట్!

- ముగిసిన డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ
- సృష్టి కేసులో సంచలన విషయాలు..
- పేదరికంలో ఉన్న భార్యాభర్తలే డాక్టర్ నమ్రత టార్గెట్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేశారు. సరోగసి పేరిట మోసాలకు పాల్పడుతున్న ఈ కేసులో 17 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిన్నటితో డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ ముగిసింది. డాక్టర్ నమ్రత చెప్పిన వివరాలను పోలీసులు రికార్డు చేశారు. ఐదు రోజుల పాటు విచారించిన పోలీసులు.. ఆమె నుంచి విషయాలను రాబట్టారు. ఇక ఈరోజు A3 కల్యాణి, A6 సంతోషిల కస్టడీ విచారణ ముగియనుంది. కల్యాణి, సంతోషిలు ఏం చెబుతారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. డాక్టర్ నమ్రత పేదరికంలో మగ్గుతున్న భార్యాభర్తలకు డబ్బులిచ్చి బిడ్డల్ని కొంటున్నట్లుగా పోలీసులు గుర్తించారు. కొన్న బిడ్డలను సరోగసి ద్వారా పుట్టారంటూ.. ఫెర్టిలిటీ సెంటర్‌కు వచ్చే దంపతులకు అప్పగించేది. సృష్టి కేసులో అరెస్ట్ అయిన వారిలో ల్యాబ్ టెక్నిషియన్, డాక్టర్లు, ఏఎన్ఎమ్, ఏజెంట్స్ ఉన్నారు. విశాఖపట్నం నుంచి హైదరాబాద్, హైదరాబాద్ నుంచి విశాఖపట్నంకు.. ఇలా దంపతులకు డాక్టర్ నమ్రత సరోగసీ ఎర వేసింది. గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి.. డెలివరీకి ఉన్న వారి ఆర్థిక స్థోమతలు చూసి ఎర వేసినట్లు దర్యాప్తులో తేలింది. చైల్డ్ ట్రాఫికింగ్ అంశాలపై గోపాలపురం పోలీసుల విచారణ ఇంకా కొనసాగుతోంది. పిల్లలను అమ్మే పలు గ్యాంగులతో డాక్టర్ నమ్రతకు లింకులు ఉన్నట్లు పోలీసులు విచారణలో తేల్చారు. మహారాష్ట్ర, అహ్మదాబాద్, ఏపీకి చెందిన పలు పిల్లలను దొంగిలించే గ్యాంగులతో నమ్రతకు సంబంధాలు ఉన్నాయి. 35 లక్షలు ఇచ్చి గ్యాంగుల నుంచి పిల్లల్ని కొనుగోలు చేసేదని తేలింది. ఐవీఎఫ్ కోసం వచ్చే దంపతులను సరోగసి వైపు మళ్లించి.. భారీగా అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడైంది. తాజాగా ఐదుగురు బాధితులను సరోగసి పేరుతో మోసం చేసి.. వారి నుంచి పెద్ద మొత్తంలో డాక్టర్ నమ్రత డబ్బు వసూలు చేశారని స్పష్టం అయింది. సరోగసి పేరుతో బాధితుల నుంచి ఇటీవల 44 లక్షలు, 18 లక్షలు, 25 లక్షలు, 50 లక్షలు వసూల్ చేసినట్లు తెలుస్తోంది.

# రేవంత్ రెడ్డి నిర్ణయంతో మోడీనే పరేషాన్

**మొదటిపేజీ తరువాయి**



సైనికుడిగా ముందుకు తీసుకెళ్తున్నాడు. దేశంలోని ఓబీసీలంతా ఇప్పుడు రేవంత్ వైపు చూస్తున్నారు. రాహుల్ ఎప్పుడైనా మాట్లాడినా తెలంగాణ అంశాన్ని ప్రస్తావిస్తారు," అని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రెండు బిల్లులు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. "మన బాధ మోడీకి తెలియజేయడానికే ఈ ధర్నా చేస్తున్నాం. కేంద్రం బిల్లులను తొక్కిపెట్టింది. ఆర్డినెన్స్ ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలంటే గవర్నర్ అడ్డుపడుతున్నారు," అని ఆరోపించారు. "కిషన్ రెడ్డి జీవితంలో ఏ పని చేసి గెలిచాడా? మేము పూజలు చేస్తాం కానీ దేవుళ్ల పేరు మీద ఓట్లు అడగం. చేతకాని దద్దమ్మలు దేవుళ్లను ముందు పెట్టి ఓట్లు అడుగుతున్నారు. సికింద్రాబాద్లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు లేకుండా కిషన్ రెడ్డి నామినేషన్ వేయగలడా? అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఓటు వేసిన బీజేపీ ఎమ్మెల్యేలు ఇప్పుడు ఎందుకు తోకముడుస్తున్నారు?" అని ప్రశ్నించారు. "బీసీలకు మద్దతుగా అన్ని వర్గాలు జంతర్ మంతర్‌కి తరలివచ్చాయి. ఓబీసీ రిజర్వేషన్లలో రాహుల్ గాంధీతో పాటు రేవంత్ రెడ్డి కూడా చరిత్రలో నిలుస్తారు. మేము బీసీల విషయంలో చిత్తశుద్ధితో ఉన్నాం. రిజర్వేషన్లు సాధించే వరకు ఎంత దూరమైనా వెళ్తాం. కాంగ్రెస్ అందరి పార్టీ. కేంద్రం దిగివచ్చి రిజర్వేషన్ల క్యాప్ తొలగించాల్సిందే," అని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

# బీసీల కోసం కాదు.. ముస్లింల కోసమే కాంగ్రెస్ ధర్నా!

**మొదటిపేజీ తరువాయి**



సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా?. మీరా బీసీల గురించి మాకు నీతులు చెప్పేది?. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదే. 27 మంది బీసీ కేంద్ర మంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదే. కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుంచి తప్పుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. యూపీ, బెంగాల్, బీహార్ తరహాలోనూ తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగవడం తథ్యం' అని బండి సంజయ్ అన్నారు. 'పక్కా ప్లాన్ ప్రకారమే తెలంగాణలో మెజారిటీ హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర చేస్తోంది. ఎందుకంటే ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసి.. హిందువులను మైనారిటీలుగా చేసే కుట్రకు కాంగ్రెస్ పాల్పడుతోంది. ఈ విషయంలో మా లైన్ క్లియర్‌గా ఉంది. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం మత రిజర్వేషన్లకు విరుద్ధం. మొదటి నుండి ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూనే ఉన్నాం. ఇకనైనా బీసీలకే పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం. లేనిపక్షంలో తప్పనిసరిగా ఈ బిల్లును అడ్డుకుని తీరుతాం. ఇట్లాంటి విష వృక్షాన్ని తెలంగాణలో అడ్డుకోకపోతే ఈ విష వృక్షం దేశమంతా విస్తరించే ప్రమాదముంది. తక్షణమే ముస్లిం రిజర్వేషన్లను తొలగించాలి. లేనిపక్షంలో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పి తీరుతాం. బీసీ సామాజిక వర్గంతో పాటు యావత్ హిందూ సమాజమంతా కాంగ్రెస్ పై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి' అని బండి సంజయ్ మండిపడ్డారు. 'బీసీల పట్ల కాంగ్రెస్ మొసలి కన్నీరు కారుస్తోందే తప్ప చిత్తశుద్ధి లేనేలేదు. ఈ దేశాన్ని 50 ఏళ్లకుపైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్కసారైనా బలహీనవర్గాల వ్యక్తిని ప్రధానమంత్రిని చేసిందా?. ఎమర్జెన్సీ అనంతరం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ను ఛీత్కరిస్తే తెలంగాణలోని దళిత, బడుగు, బలహీనవర్గాల ప్రజలు మెదక్ నుండి ఇందిరాగాంధీని ఎంపీగా గెలిపించి ఆమెకు రాజకీయ పునర్జన్మ ప్రసాదిస్తే... గెలిచాక కూడా బీసీలకు ప్రధాని, ముఖ్యమంత్రి పదవులు ఇవ్వకుండా ఆ వర్గాల ప్రజలను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ దే. 1989లో దేశమంతా కాంగ్రెస్ ఘోర ఓటమి పాలైతే ఉమ్మడి ఏపీ నుండి కాంగ్రెస్‌కు 39 స్థానాలను తెలుగు ప్రజలు అందించారు. అట్లాగే 2004, 2009లోనూ కాంగ్రెస్ కు అత్యధిక సంఖ్యలో ఎంపీలను అందించిన తెలుగు ప్రజలను వంచించిన చరిత్ర కాంగ్రెస్ దే' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# యూట్యూబ్‌లో చూసి భర్త హత్యకు భార్య ప్లాన్

- మద్యం తాగించి, చెవిలో గడ్డిమందు పోసి..!
- భర్తల పాలిట మృత్యువుగా భార్యలు
- పక్కాగా స్కెచ్ వేసి హత్య చేస్తున్న భార్యలు
- యూట్యూబ్‌లో వీడియోస్ చూసి ప్రియుడితో హత్య

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**





ఇటీవలి కాలంలో భర్తల పాలిట భార్యలు మృత్యువుగా మారారు. ఇష్టంలేని పెళ్లి, వివాహేతర సంబంధం లాంటి పలు కారణాలతో తాళి కట్టిన భర్తలను భార్యలు పక్కాగా స్కెచ్ వేసి హత్య చేస్తున్నారు. ఇలాంటి ఘటనలో భార్యలు జైలు పాలవుతున్నారు. అయినా కూడా భర్తల హత్యలు ఆగడం లేదు. ఇలాంటి ఘటనే తాజాగా మరొకటి చోటుచేసుకుంది. భర్త పెట్టే ఇబ్బందులను తట్టుకోలేని ఓ భార్య.. యూట్యూబ్‌లో వీడియోస్ చూసి ప్రియుడితో దారుణంగా హత్య చేయించింది. ఏమీ తెలియనట్లు నాటకమాడి.. చివరకు పోలీసులకు దొరికిపోయింది. ఈ ఘటన కరీంనగర్ సుభాష్ నగర్‌లో చోటుచేసుకుంది. కరీంనగర్ సీపీ గౌష్ ఆలం తెలిపిన ప్రకారం... సుభాష్ నగర్‌కు చెందిన ఐలవేణి సంపత్ (45) జిల్లా లైబ్రరీలో స్వీపర్‌గా పని చేసేవారు. అతనికి భార్య రమాదేవి, కుమారుడు, కూతురు ఉన్నారు. భార్య రమాదేవి సర్వపిండి వ్యాపారం చేసేది. సంపత్ రోజూ మద్యం తాగి భార్యను కొట్టేవాడు. సంపత్‌కు స్నేహితుడైన కర్రె రాజయ్యతో రమాదేవికి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. ఎలాగైనా భర్త అడ్డు తొలగించుకోవాలని రమాదేవి నిర్ణయించుకుంది. యూట్యూబ్‌లో వీడియోస్ చూసి పథకం వేసింది. తాను యూట్యూబ్‌లో ఓ వీడియో చూశానని, ఎవరి చెవిలోనైనా గడ్డి మందు పోస్తే చనిపోతారని, అదే పద్ధతిలో భర్తను హత్య చేయాలని ప్రియుడు రాజయ్యకు రమాదేవి చెప్పింది. జులై 29న భార్య రమాదేవితో గొడవపడిన సంపత్.. ఇంటి నుంచి వెళ్లిపోయారు. అదేరోజు సంపత్‌ను రాజయ్య మద్యం తాగేందుకు పిలిచాడు. బొమ్మకల్ రైల్వే ట్రాక్ వద్ద రాజయ్య స్నేహితుడు కీసరి శ్రీనివాస్ కూడా వారితో ఉన్నాడు. సంపత్ మద్యం బాగా తాగి మత్తులోకి జారుకున్నాడు. ఆ సమయంలో రాజయ్యకు రమాదేవికి ఫోన్ చేసి ప్లాన్ ప్రకారం తన భర్తను చంపాలని చెప్పింది. రాజయ్య తన వెంట తెచ్చుకున్న గడ్డిమందును సంపత్ చెవిలో పోశాడు. కాసేపటికే గడ్డిమందు మెదడుకు చేరి అతడు చనిపోయాడు. ఏమీ తెలియనట్లు భర్త ఇంటికి రాలేదని కుమారుడుతో కలిసి రమాదేవి వెతికింది. మరుసటి రోజు భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నెల 1న సంపత్ మృతదేహం దొరికిందని రమాదేవి పోలీసులకు సమాచారం ఇచ్చింది. భర్త మృతికి కారణాలు తెలుసుకోకుండా, మృతదేహానికి పోస్టుమార్టం చేయొద్దని రమాదేవి పోలీసులను కోరింది. దాంతో రమాదేవిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. తండ్రి మృతిపై అనుమానం ఉందని కొడుకు కూడా ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. రమాదేవి ఫోన్‌ను పరిశీలించగా.. అసలు విషయం బయటపడింది. కాల్ డేటా, ఫోన్ లొకేషన్, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా అదుపులోకి తీసుకొని విచారించగా.. తామే హత్య చేసినట్టు రమాదేవి, రాజయ్య, శ్రీనివాస్ అంగీకరించారు. ముగ్గురిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

# మీ డ్రామా అట్టర్ ఫ్లాప్..

- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ దొంగ దీక్ష
- కూతవేటు దూరంలో ఉండి రాహుల్ ఎందుకు రాలేదు
- బీసీ ధర్నాపై మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**



బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ట్విట్టర్(ఎక్స్) వేదికగా విమర్శలు గుప్పించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. ''మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం'' అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. ''ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం'' అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు. ' మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు ' అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు.

# రేవంత్.. ముందు భాష మార్చుకో

**మొదటిపేజీ తరువాయి**

రేవంత్ రెడ్డే సీఎం అని, ఆ తర్వాత ఎవరు అనేది అప్పుడు చూద్దామన్నారు. తనకు మంత్రి పదవి విషయంలో హైకమాండ్ ప్రామిస్ చేసిందని మరోసారి రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... 'సీఎం రేవంత్ రెడ్డి తన భాష మార్చుకోవాలి. ప్రతిపక్షాలను తిట్టడం మానేసి.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలకు చెప్పాలి. 20 మంది సీమాంధ్ర కాంట్రాక్టర్లు తెలంగాణను దోచుకుంటున్నారు. నాకు మంత్రి పదవి విషయంలో హైకమాండ్ ప్రామిస్ చేసింది. నా మంత్రి పదవి విషయం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి తెలియదు. ఇంకా మూడున్నరేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి. ఆ తర్వాత ఎవరు అనేది అప్పుడు చూద్దాం. అందరం కలిస్తేనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది' అని చెప్పారు. 'సోషల్ మీడియా విషయంలో ఓడ దాటే వరకు ఓడ మల్లన్న.. ఓడ దాటిన తర్వాత బోడ మల్లన్న అన్నట్లు ఉంది సీఎం రేవంత్ రెడ్డి వైఖరి. నాకు మంత్రి పదవే కావాలంటే అప్పుడే కేసీఆర్ ఇచ్చేవారు. అధికారం కోల్పోయిన ఫ్రస్ట్రేషన్‌లో బీఆర్ఎస్ ఉంది. అసెంబ్లీకి రాని కేసీఆర్.. ముందుగా తన ప్రతిపక్ష హోదా పదవికి రాజీనామా చేయాలి. సీఎం రేవంత్ రెడ్డి కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారు. కాళేశ్వరం అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు' అని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియా జర్నలిస్టులపై మండిపడ్డారు. ఆ విషయంలోనే ఇప్పటికే ట్విట్టర్ వేదికగా కౌంటర్ ఇచ్చిన మునుగోడు ఎమ్మెల్యే.. తాజాగా మరోసారి టార్గెట్ చేశారు.

# కమిషన్లు కోర్టులు కావు

- 665 పేజీల నివేదికను 60 పేజీలకు కుదించిన కాంగ్రెస్
- సంస్థల సమగ్రతపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కి లేదు
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఘోష్ కమిషన్ నివేదికను ఆధారంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలకు బీఆర్ఎస్ నేతలు ఘాటుగా ప్రతిస్పందించారు. ఈ నివేదికను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ మంత్రి నుత్తకంటి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు తప్పుబట్టారు. మాజీ మంత్రి ఎస్. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, "1952 నాటి కమిషన్స్ ఆఫ్ ఇన్క్వయిరీ యాక్ట్ ప్రకారం నియమించే విచారణ కమిషన్లు న్యాయస్థానాలు కావు. ఇవి వాస్తవాలను కనుగొనే ప్యానెల్స్ మాత్రమే. సిఫార్సులు చేస్తాయి కానీ కోర్టుల్లా తీర్పులు ఇవ్వలేవు," అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఈ నివేదికను వక్రీకరిస్తూ రాజకీయ లాభం కోసం వాడుకుంటోందని ఆయన విమర్శించారు. 665 పేజీల నివేదికను 60 పేజీలకు కుదించి, తమకు అనుకూలమైన అంశాలనే లీక్ చేస్తూ బీఆర్ఎస్, ముఖ్యంగా కె. చంద్రశేఖర్ రావుపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. కమిషన్ ఎందుకు కేవలం కేసీఆర్, మాజీ మంత్రులు టి. హరీశ్ రావు, ఈటల రాజేందర్ మరియు కొంతమంది అధికారులపైనే తప్పుబాటు చూపిందని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో వివిధ దశల్లో పాల్గొన్న ఇతరులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన సందేహం వ్యక్తం చేశారు. విధాన మండలిలో ప్రతిపక్ష నాయకుడు ఎస్. మధుసూదన చారి మాట్లాడుతూ, "సంస్థల సమగ్రత గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు. ఎమర్జెన్సీ కాలం నుంచి ఎన్నో ప్రభుత్వాలను పడగొట్టే వరకు కాంగ్రెస్ సంస్థలను వక్రీకరించిన చరిత్ర కలిగింది. ఇప్పుడు అదే ధోరణితో ఘోష్ కమిషన్ నివేదికను రాజకీయరంగంలో వాడుకుంటోంది," అని అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు జి. దేవి ప్రసాద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ నివేదికలో తమకు అనుకూలమైన విషయాలను మాత్రమే ఎంచుకుని ప్రచారం చేస్తోందని ఆరోపించారు. హరీశ్ రావు ఇటీవల చేసిన వివరణాత్మక ప్రతివాదనను ఎదుర్కొనే ధైర్యం కాంగ్రెస్‌కు లేదని, ఉంటే తమ సొంత ప్రెజెంటేషన్‌తో సమాధానం ఇవ్వాలని సవాలు విసిరారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య వ్యవస్థలపై నమ్మకం ఉందా అనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. గతంలో రేవంత్ చేసిన వ్యతిరేక పక్షపాతం వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, "బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోంది. అదే నివేదికలో పేర్లు ఉన్న తమ సొంత మంత్రులు, అధికారులు మాత్రం రక్షణ పొందుతున్నారు," అని విమర్శించారు. ఈ పరిణామాలతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఘోష్ కమిషన్ నివేదిక చుట్టూ రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి.



# రిజర్వేషన్లు ఇవ్వకపోతే మోడీని గద్దె దించుతాం

**మొదటిపేజీ తరువాయి**

ఆమోదించాలని డిమాండ్ చేస్తూ, ఆగస్టు 6న జంతర్ మంతర్ దగ్గర మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీ సంఘాల నాయకులు, పార్టీలోని బీసీ నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు, బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పోరాటం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది.

# ఢిల్లీలో దొంగ దీక్షలు కాదు.. నిజమైన దీక్షలు చేయాలి!

**మొదటిపేజీ తరువాయి**

జాగృతి కార్యాలయంలో అధ్యక్షురాలు జెండాను ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. 'తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లింది. జయ శంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించాము. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారు. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నాం. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని వర్గాలు వారికి సమ న్యాయం జరగాలని చెప్పేవారు. జై తెలంగాణ అనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి ఉట్టిఉట్టి దర్నాలు చేయడం కాదు. బీసీల కోసం మేము 72 గంటల పాటు దీక్షకు పూనుకున్నాం. కోర్టు నుంచి మాకు పర్మిషన్ రాలేదు' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చెప్పారు. 'కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు కాదు.. నిజమైన దీక్షలు చేయాలి. జాగృతిలోకి వచ్చేందుకు చాల మంది రెడీగా ఉన్నారు, మాకు అన్ని వర్గాల సపోర్ట్ వస్తుంది. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుంది. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతే విచిత్రం. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్లో ముస్లింలు ఉండొద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నాడు. బీజేపీ బీసీలను మోసం చేస్తుంది. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించాము. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకొని వెళ్ళాలి, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలి. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలని మేము డిమాండ్ చేస్తున్నాం' అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

# జయశంకర్ స్ఫూర్తి తెలంగాణకు కీర్తి

- ఆయనొక స్వరాష్ట్ర కాంక్షను రగిలించిన ఉద్యమ జ్వాల
- జయశంకర్ సిద్ధాంతం స్ఫూర్తితో
- కేసీఆర్ పదేళ్ల అద్భుత పాలన
- జయశంకర్ ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు, తెలంగాణకు మళ్లీ పాట్లు
- బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఘననివాళి

**నిజామాబాద్, ఆగస్టు6:-**




తెలంగాణ సిద్ధాంతకర్త, స్వరాష్ట్ర ఉద్యమ భావ జాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ స్ఫూర్తి తెలంగాణకు కీర్తి అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. జయశంకర్ సారు జయంతి సందర్భంగా బుధవారం ఆయనకు ఘనంగా నివాళులు అర్పించిన జీవన్ రెడ్డి మలి విడత తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ నిర్వహించిన నిరుపమాన పాత్రను మననం చేసుకున్నారు. మలి దశ ఉద్యమానికి దిక్సూచిగా, తెలంగాణ జన హృదయాల్లో నిలిచిన జయశంకర్ రాష్ట్ర సాధనకు కోసం చేసిన త్యాగం మరువలేనిదన్నారు. సబ్బండ వర్గాల సమగ్రాభివృద్ధి కోసమే తెలంగాణ స్వరాష్ట్రం అని నినదించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ స్వరాష్ట్ర ఆకాంక్షను ఆకాశం తాకేలా రగిలించిన ఉద్యమ జ్వాల అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. స్వరాష్ట్రమే శ్వాస, ధ్యాసగా తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన జయశంకర్ ఆశయాలను నేటి తరాలకు అందించడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో ఏర్పాటైన తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ స్ఫూర్తి సందేశం విస్మరించకుండా సబ్బండ వర్గాల అభ్యున్నతికి పనిచేసిందన్నారు. జయశంకర్ సిద్ధాంతం స్ఫూర్తితో కేసీఆర్ పదేళ్ల అద్భుతమైన పాలన సాగిందన్నారు. జయశంకర్ సార్ ఆశయాలను కేసీఆర్ ముందుకు తీసుకెళ్లారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే అగ్రగామిగా నిలపడంలో కేసీఆర్ సాధించిన విజయం వెనుక జయశంకర్ ప్రభావం ఉందని, ఆ మహనీయుడు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. కాగా జయశంకర్ ఆశయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని ఆయన మండి పడ్డారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆశలకు సమాధి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్ళీ సమైక్య పాలకుల నాటి అవలక్షణాలనే అనుసరిస్తూ తెలంగాణ సంస్కృతి, భాష, యాస, కట్టుబాట్లను విస్మరిస్తోందని విమర్శించారు. తెలంగాణ ద్రోహుల భజన చేస్తున్న కాంగ్రెస్ విషపూరిత రాజకీయాల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రొపెసర్ జయశంకర్ ఉద్యమ స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వం లో పోరాడుతామని జీవన్ రెడ్డి వెల్లడించారు.




## ఎమ్మెల్యేలకు ఐఫోన్ 16 ప్రోలు

# గిఫ్ట్ ఇచ్చిన సర్కార్

**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

ఢిల్లీ ప్రభుత్వం ఎమ్మెల్యేలందరికీ సరికొత్త ఐఫోన్ 16ప్రోలను అందజేసింది. కేంద్రం తీసుకొచ్చిన "వన్ నేషన్, వన్ అప్లికేషన్" కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ ప్రభుత్వం నేషనల్ ఈవిధాన్ అప్లికేషన్ అమలులో ముందుడువేస్తూ సోమవారం శాసన సభ్యులందరికీ సరికొత్త ఐఫోన్ 16ప్రోలను అందజేసింది. వర్షాకాల సమావేశాల మొదటి రోజు ఫోన్ల పంపిణీ ముఖ్యాంశాల్లో నిలిచింది.

**70 మంది ఎమ్మెల్యేలకు ఐఫోన్‌లు**

ప్రభుత్వం కాగిత రహిత పాలనలో తీసుకొచ్చిన ఫస్ట్ స్టెప్‌గా ఢిల్లీ అసెంబ్లీలోని 70 మంది ఎమ్మెల్యేకు సరికొత్త ఐఫోన్ 16ప్రోను అందజేసినట్లు విధానసభ సెక్రటేరియట్ అధికారి ఒకరు తెలిపారు. ఎమ్మెల్యేలందరూ ఇప్పటి నుంచి వారివారి అధికారిక కార్యక్రమాల్లో వీటిని వినియోగిస్తారని పేర్కొన్నారు. సీఎం రేఖ గుప్తాతో సహా అందరు ఎమ్మెల్యేలకు ఐఫోన్లతో పాటు, ఐప్యాడ్‌లు, టాబ్లెట్‌లను కూడా అందజేశారు. టెక్‌ఆధారిత పరిజ్ఞానం, కాగిత రహిత పాలనపై ప్రజాప్రతినిధులకు అవగాహన తీసుకురాడవంలో భాగంగా ఢిల్లీ అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు ఈ స్మార్ట్‌ఫోన్‌లను అందజేసినట్లు ఓ జాతీయ మీడియా సంస్థ నివేదిక స్పష్టం చేసింది.

**ట్రైనింగ్ తీసుకున్న ఎమ్మెల్యేలు..**

గత నెలలో డిజిటల్ ఇంటర్‌ఫేస్ వాడకంపై ఎమ్మెల్యేలందరూ శిక్షణ పొందినట్లు అధికారులు పేర్కొన్నారు. శిక్షణలో మైక్రోఫోన్‌లు ఓటింగ్ ప్యానెల్‌లతో కూడిన స్మార్ట్ డెలిగేట్ యూనిట్లు, (రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్, నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్) యాక్సెస్, బహుభాషా మద్దతు, ఐప్యాడ్‌ల ద్వారా రియల్‌టైమ్ డాక్యుమెంట్ యాక్సెస్, హెచ్ డీ కెమెరాలతో కూడిన ఆటోమేటెడ్ ఏవీ సిస్టమ్, సురక్షితమైన, పవర్‌బ్యాక్డ్ నెట్‌వర్కింగ్ వాతావరణం పని తీరును వారు తెలుసుకున్నట్లు తెలిపారు.



# చైనాకు ప్రధాని మోడీ

## గాల్వాన్ లోయ వివాదం తర్వాత తొలిసారి

**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

ఈ నెల చివర్లో ప్రధాని నరేంద్ర మోడీ జపాన్, చైనా దేశాలను సందర్శిస్తారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం ఈ జపాన్ పర్యటన లక్ష్యం కాగా, చైనాలో జరిగే షాంఘై సహకార సంస్థ సమావేశంలో ప్రధాని మోడీ పాల్గొంటారు. ఆగస్టు 30న ప్రధాని మోదీ జపాన్‌కు బయలుదేరి వెళ్తారు, అక్కడ జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిడాతో కలిసి భారత్‌జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో రెండు దేశాల మధ్య వ్యూహాత్మక, ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని మరింతగా పెంచుకోవడంపై చర్చించే అవకాశం ఉంది. దీని తర్వాత, ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలోని టియాంజిన్ నగరంలో జరగనున్న SCO శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోడీ పాల్గొంటారు. 2019 తర్వాత ప్రధాని మోడీ చైనాకు ఇది తొలి పర్యటన అవుతుంది. ప్రాంతీయ భద్రత, ఉగ్రవాదం, వాణిజ్య సహకారం, బహుపాక్షిక సహకారం వంటి ముఖ్యమైన అంశాలపై SCO సమావేశంలో చర్చించనున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు కోసం బ్రిక్స్ దేశాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలో, బ్రిక్స్ దేశాలు డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ఆరోపిస్తున్న సమయంలో ప్రధాని మోడీ ఈ పర్యటన ఆసక్తిగా మారింది. ఈ పరిస్థితిలో, ప్రధాని మోడీ ఈ పర్యటన వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తున్నారు. జూన్ ప్రారంభంలో, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చైనాలోని కింగ్‌డావోలో జరిగిన షాంఘై సహకార సంస్థ (SCO) రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌లతో అనధికారిక సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

## మూడు ట్రాక్టర్లు

# జేసీబీ సీజ్

**నిజాంపేట, ( ప్రజా సర్వం ) :**

మెదక్ జిల్లా నిజాంపేట మండలంనందిగామ గ్రామ శివారులో గల మల్లన్న సాగర్ కెనాల్ వద్ద తేదీ. 05.08.2025 రోజున రాత్రి సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా దొంగతనంగా నందిగామ గ్రామానికి చెందిన రాగుల చంద్రం, రాజశేఖర్ గౌరిమల అంజయ్య మరియు కల్వకుంట కు చెందిన జెసిబి డ్రైవర్ షాదుల్లా మట్టి కొట్టుచుండగా, మూడు ట్రాక్టర్లు జేసీబీ లను స్వాధీనం చేసుకొని, డ్రైవర్లు వాహనాల యజమానుల పై కేసు నమోదు చేయనైనది. ఎవరైనా అనుమతి లేకుండా ఇలాంటి చర్యలకు పాల్పడితే ఎస్సై రాజేష్ కఠిన చర్యలు తీసుకోబడును.

## వార్డులను పరిశీలించిన

# ఆర్డీవో రమాదేవి



**రామాయంపేట, ( ప్రజా సర్వం ) :**

మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామాయంపేట మున్సిపల్ పట్టణంలో జరుగుతున్న 12 వార్డులలో నాలుగు రోజులు సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు వార్డ్ నెంబర్ నాలుగు లో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీమతి రమాదేవి తహసిల్దార్ టి రజనీకుమారి మున్సిపల్ కమిషనర్ ఎం దేవేందర్ వార్డులో పర్యటిస్తూ మురికి కాలువల శుభ్రత మిషన్ భగీరథ నీటి రోజు వారు సరఫరా విద్యుత్ దీపాల నిర్వాణ దోమల నివారణకై ఫాగింగ్ చేపడుతున్న చర్యల పైన మరియు పచ్చదనం పరిశుభ్రత పైన అధికారుల చేపడుతున్న పనులను పర్యవేక్షిస్తూ నిర్లక్ష్యం వహించకుండా పనులు చేపట్టవలనని అధికారులకు ఆర్డిఓ మేడం తెలిపారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వార్డు అధికారులు కాలనీవాసులు పాల్గొన్నారు.



## సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# వీల్‌చైర్ అందజేత

## డాక్టర్ శివ నాయక్

**చిన్న శంకరంపేట, ( ప్రజా సర్వం ) :**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తాండ సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్కు చెందిన భార్గవ్ ఆర్యన్, శ్రీలక్ష్మి సహకారంతో చిన్న శంకరపేట మండలం ఖాజాపూర్ తండాకు చెందిన బి. రమేష్కు వీల్ చైర్ అందజేశారు. ఐదు రోజుల క్రితం ప్రమాదంలో కాలు కోల్పోయి, మంచానికే పరిమితమైన రమేష్కు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు డి. శివ తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**మెదక్, ఆగస్టు 06 (ప్రజా స్వరం) :**

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయిన సమయంలో మెదక్ మండలం లో చోటు చేసుకుంది. బుధవారం మండల పరిధిలోని మంబోజీ పల్లి గ్రామం లోని కల్లు దుకాణం ముందు గల ఖాళీ స్థలంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయినట్లు ఎస్ఐ మురళి తెలిపారు. చనిపోయిన వ్యక్తి ముందు కు పడడం వల్ల చనిపోయినట్లు ప్రాథమికంగా పోలీసులు గుర్తించారు. ఈ వ్యక్తి నీ ఎవరైనా గుర్తిస్తే మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ 8712657917 నంబర్ కు సంప్రదించాలని ఇవ్వాలని కోరారు.

## పోటెత్తిన గంగమ్మ.. శివుని చెంతకు చేరిక!

**ఉత్తరాఖండ్, ప్రజాస్వరం :**

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఉత్తరకాశీ జిల్లాలో క్లౌడ్ బ్రస్ట్ నేపథ్యంలో భారీ వరదలు చోటుచేసుకున్నాయి. ఈ ప్రభావంతో రిషికేశ్‌లోని పరమార్థ నికేతన్ ఆశ్రమం వద్ద గంగా నది ఉధృతంగా ప్రవహించి, అక్కడి హారతి స్థలంలో ఉన్న శివుడి విగ్రహం పాదాలను తాకింది. ప్రస్తుతం అన్ని ఘాట్లు మూసివేయగా, నదీ తీరం వద్ద ప్రజల ప్రవేశాన్ని అధికారులు అనుమతించడం లేదు. ఈ ఘటన నేపథ్యంలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి రాష్ట్ర అత్యవసర కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు వేగవంతంగా కొనసాగించాలని ఆయన అధికారులకు సూచించారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా సీఎం ధామితో ఫోన్‌లో మాట్లాడి అక్కడి పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. పునరావాస, రక్షణ చర్యల్లో అన్ని రంగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ముఖ్యమంత్రి ఆయనకు వివరించారు. అలాగే ఓ అధికార ప్రకటన ప్రకారం వరుస వర్షాలు, ప్రమాదకరమైన మార్గాలు సహాయక చర్యలకు అడ్డంగా మారుతున్నా ప్రభావిత ప్రాంతాలకు తక్షణ సహాయం అందించేందుకు అధికారులు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ భారీ వరదల దృష్ట్యా రిషికేశ్, ఉత్తరకాశీ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.





## మేడ్చల్ ఎస్సీ బాలికల హాస్టల్ పరిశీలించిన

# అదనపు కలెక్టర్ రాధిక గుప్త

**శామీర్‌పేట, ఆగస్టు6 (ప్రజా స్వరం) :**

మేడ్చల్ మండలంలో ఎస్సీ బాలికల హాస్టల్లో పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త. బుధవారం మేడ్చల్ లో పర్యటించి బాలికల వసతి గృహాన్ని జెడ్పి సీఈవో కాంతమ్మ , ఎస్సీ అభివృద్ధి అధికారి జి వినోద్ కుమార్ తో కలిసి ఆమె పరిశీలించారు. బాలికల హాస్టల్ విద్యార్థులు ఉండుటకు అనుకూలంగా లేనందున భవనం యొక్క స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గర్ల్స్ హాస్టల్లో వంటగదితో పాటు అన్ని గదులను, పరిసర ప్రాంతాలు కలియతిరి ఆమె పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న బాలికల హాస్టల్ ను మార్చుటకు గాను అనువుగా ఉన్న జిల్లా పరిషత్ భవనం, ఎంపీడీవో భవనాలలో ఉన్న వసతులు, సదుపాయాలను ఆమె పరిశీలించారు. ఈ రెండు భవనాల్లో అన్ని మౌలిక వసతులు కలిగియున్న ఏదైనా ఒక భవనంలోకి వసతి గృహాన్ని మార్చుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సహాయ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తులసి, ఎంపీడీవో, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.



# స్వాతంత్ర్య వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, ఆగస్టు 06 (ప్రజా స్వరం) :**

ఆగస్ట్ 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో యధావిధిగా జెండా వందనం ఉంటుందని, ముఖ్యమైన కార్యక్రమం మెదక్ పోలీస్ పరెడ్ గ్రౌండ్ లో వేదిక, విఐపి లు, అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరేడ్ మైదానంలో త్రాగు నీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని



మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ముఖ్య అతిధి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు. పట్టణం లోని ముఖ్య కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాలంకరణ తో అలరించాలని అన్నారు. వ్యవసాయ, ఉద్యాన, జిల్లా గ్రామీణ భివృద్ధి శాఖ, విద్యాశాఖ స్టాల్స్ ఆయా శాఖలు సాధించిన ప్రగతి ని తెలుపుతూ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎస్పీ పోలీస్ బందోబస్తు, గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ ను ఆదేశించారు. ఆయా శాఖలు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతి డిపార్ట్మెంట్ సంఖ్య, ప్రతిపాదిత ఉత్తమ పని తీరు కనపరిచిన ఉద్యోగుల వివరాలు కలెక్టరేట్ కార్యాలయం కు పంపించాలని అన్నారు. మెడికల్, ఏమర్జెన్సీ వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, లైటింగ్, జనరేటర్ ఏర్పాటు చేయాలని ఎస్పిడిసిఎల్ అధికారిని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# రాజీనామాకు నేను సిద్ధం

## ఆలయ కమిటీ అధ్యక్షుడు నరేందర్

**మెదక్, ఆగస్టు 06 (ప్రజా స్వరం) :**

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో ఉన్నటువంటి దేవాలయాల్లో కనీసం దీప దూపం నైవేద్యాలు పెట్టే నాధుడనేలేదని రామాలయం కమిటీ అధ్యక్షుడు బండ నరేందర్ తెలిపారు. బుధవారం మెదక్ పట్టణం శ్రీ కోదండ రామాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పట్టణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకున్నటువంటి వేణుగోపాల స్వామి ఆలయానికి కనీసం దీపం పెట్టే నాధుడు లేకుండా పోయారని అన్నారు. రామాలయం కమిటీ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, దీనికి సంబంధించిన వివరాలు పెద్దలకు వివరించడం జరిగిందని, ఈ వివరాలు ఎవరు అడిగినా చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇంత చేసిన తమ పై అవినీతి ఆరోపణలు రావడం బాధగా ఉందని ఆలయ నిధుల విషయంలో ఎలాంటి దుర్వినియోగం కాలేదని అన్నారు. ఆలయ అభివృద్ధికి సొంత నిధులు, భక్తుల సహకారంతో చేశాం తప్ప ఏ ప్రభుత్వాలు సహాయం చేయలేదని అన్నారు. రామాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకోవాలని ఆలోచన విరమించుకోవాలని, దేవాదాయ ధర్మాదాయ శాఖ కాకుండా ఈ కమిటీ కాకుండా కొత్త కమిటీ వేయడానికి మా పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఎండోమెంట్లో కలపడాన్ని విరమించుకోకపోతే పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మధుసూదనా చార్యులు, ఆలయ కమిటీ సభ్యులు నందిని శ్రీను, పురుషోత్తం, బద్రీనాథ్, కాశీ పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు





**శామీర్‌పేట, ఆగస్టు 06 (ప్రజా స్వరం) :**

ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వారోత్సవాలను పురస్కరించుకొని శామీర్ పేట మండలంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారు సంయుక్తంగా తల్లిపాల ఆవశ్యకతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు తల్లి పాలు పట్టే విధానాలను ప్రత్యేకంగా ప్రదర్శించి కొత్తగా తల్లులైన, గర్భంతో ఉన్న మహిళలకు రోల్ ప్లే ద్వారా అవగాహన కలిగించారు. పని చేస్తున్న తల్లులు తమ పని వేళలలో బిడ్డలకు పాలివ్వడానికి వీలుగా ఎలాంటి ఏర్పాట్లు చేసుకోవాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా డా.సి. గీత, డైరెక్టర్ మెడికల్ అడ్మినిస్ట్రేషన్, ఎంఐఎంఎస్ వారు మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డ ఎదుగుదలకు అవసరమైన అత్యంత ఆవశ్యకతతో కూడిన పోషకాలే కాకుండా బిడ్డ అనారోగ్య భారిన పడకుండా ఎదుర్కొనే ఇమ్యూనిటీ బూస్టర్లు కలిగి ఉంటుందని అన్నారు. ముఖ్యంగా నెలలతో ఉన్న బిడ్డకు తల్లి పాలు సులభంగా జీర్ణమవుతుందని అన్నారు. కొంతమంది తల్లులు పలు ఆపోహలతో బిడ్డకు పాలివ్వడం మానేస్తున్నారని అది సరైన పద్ధతి కాదని వివరించారు. అనంతరం తల్లి పాలపై అవగాహన కలిగించే సమాచారం తో కూడిన కరపత్రాలను శామీర్ పేట ఆరోగ్య కేంద్రం వైద్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో డా. సి.గీత, డైరెక్టర్, మెడికల్ అడ్మినిస్ట్రేషన్, ఎమ్ఐఎమ్ఎస్ డా.లియో వాజ్, హెడ్, కమ్యూనిటి మెడినస్ విభాగం, ఎంఐఎంఎస్; డా సుదర్శన్ రాజ్, హెడ్, పీడియాట్రిక్ విభాగం, ఎంఐఎంఎస్ లతో పాటూ ఎంఐఎంఎస్ కమ్యూనిటి మెడిసన్ విభాగంకు చెందిన వైద్యులు, వైద్య విద్యార్థులు శామీర్ పేట ఆరోగ్య కేంద్రం సిబ్బంది, వైద్యులు పలువురు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంతో పాటూ శామీర్ పేట మండలం ఆలియాబాద్ లో ఉన్న మెడిసిటీ నర్సింగ్ కళాశాల ఆవరణలో ఉన్న మెడిసిటీ గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో అంగన్ వాడీ కార్యకర్తలతో కలసి ఆలియాబాద్ లో ఉన్న గర్భిణీ మహిళలు మరియు చంటిబిడ్డల తల్లులకు కూడా నేడు తల్లిపాల ఆవశ్యకతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.సి మల్లికార్జున రెడ్డి, డైరెక్టర్, అకడమిక్స్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ప్రొఫేసర్ యస్ హైమావతి, ప్రిన్సిపాల్, మెడిసిటీ నర్సింగ్ కళాశాల సుజాత పాల్గొన్నారు.




# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**మెదక్, ఆగస్టు 06 (ప్రజా స్వరం) :**

జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ అని, వారి సేవలు చిరస్మరణీయమని అదనపు కలెక్టర్ అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 91 వ జయంతి పురస్కరించుకొని బుధవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో ఆయన చిత్ర పటానికి కలెక్టర్ రాహుల్ రాజ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నే ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనం గా నిలిచారన్నారు. ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, ఏవో యునస్, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, సహాయ అధికారి, గంగా కిషన్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, వసతి గృహ సంక్షేమ అధికారులు, బీసీ సంఘం నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

**శామీర్ పేట, ఆగస్టు 6 (ప్రజా స్వరం) :**

విద్యార్థులు మనసులోని భయాన్ని బిడియాన్ని వదిలి తమ ఆలోచనలను అందరి ముందు చెప్పినప్పుడే వారి శక్తి సామర్థ్యాలు సృజనాత్మకత మెరుగవుతుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారు లకు సూచించారు.మూడు చింతలపల్లి మండలంలోని జగ్గంగుడాలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటిస్తూ బోర్డుపై లెక్కలను బోధించారు గణితాన్ని అర్థం చేసుకొని ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకు సూచించారు. వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు. స్టోర్ రూమ్ ను వంటగదిని ఆహారాన్ని పరిశీలించారు. ఏ ఏ సబ్జెక్ట్ లు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తూన్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో వెంకట నరసింహారెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల ప్రసాద్ ఆత్మీయ అభినందన సభ



**శామీర్ పేట ఆగస్టు 6(ప్రజా స్వరం) :**

తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాలేశ్ అధ్యక్షతన ఉపాధ్యాయులు ముక్త వరం తిరుమల ప్రసాద్ పదవి విరమణ ఆత్మీయ అభినందన సభ బుధవారం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు డాక్టర్ రామరావు, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ వసంత కుమారి, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు హాజరై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ముక్తవరం తిరుమల ప్రసాద్ ను శాలువలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసి,వారి 30 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తి సేవలను కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ తనిఖీ



**శామీర్ పేట ఆగస్టు 6(ప్రజా స్వరం) :**

భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార దిశలో భాగంగా శామీర్ పేట్ తహసీల్దారు కార్యాలయాన్ని అదనపు కలెక్టరు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ భూభారతి ఆన్ లైన్ ద్వారా, రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు దారులు ఇచ్చిన దరఖాస్తులు ఎంత వరకు పరిష్కారమయ్యాయని శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి అవుతున్న జాప్యానికి గల కారణాలను పరిశీలించారు. సాంకేతిక పరమైన ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే క్లియర్ చేసుకోవాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఆన్ లైన్ లో మ్యానువల్ గా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను అదనపు కలెక్టరు పరిశీలించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999



# మరో హామీ నెరవేర్చిన మంత్రి నారా లోకేష్

- **కర్నూలు పట్టణం గూడెం కొట్టాలుకు చెందిన 150 మంది నిరుపేదలకు శాశ్వత ఇళ్ల పట్టాల పంపిణీ**
- **తమ 40 ఏళ్ల కల నెరవేర్చారని మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన గూడెం కొట్టాలు వాసులు**

అమరావతిః విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మరో యువగళం హామీని నెరవేర్చారు. కర్నూలు పట్టణం అశోక్ నగర్ లోని నగరపాలక సంస్థ పంప్ హౌస్ ప్రాంతంలో నాలుగు దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలంలో నివాసం ఉంటున్న 150 మంది గూడెం కొట్టాలు వాసులకు శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. నిరుపేదలైన వీరు గూడెం కొట్టాల ప్రాంతంలో పూరి గుడిసెలు వేసుకుని నాలుగు దశాబ్దాలుగా నివాసం ఉంటున్నారు. తమకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని ఏళ్లుగా ప్రజాప్రతినిధులను కోరుతున్నా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. యువగళం పాదయాత్రలో భాగంగా కర్నూలు వచ్చిన నారా లోకేష్ ను అప్పటి కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ టీజీ భరత్ నేతృత్వంలో గూడెం కొట్టాలు వాసులు కలిసి తమకు శాశ్వత పట్టాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన నారా లోకేష్... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాశ్వత పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వంలో 2025 జనవరిలో తీసుకువచ్చిన జీవో నెంబర్ 30 ద్వారా కోట్ల విలువ చేసే సుమారు ఎకరా స్థలాన్ని నిరుపేదలకు అప్పగించారు. మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా 150 మంది నిరుపేదలకు మంగళవారం నాడు శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. తమ 40 ఏళ్ల కల నెరవేర్చిన మంత్రి నారా లోకేష్ కు ఈ సందర్భంగా గుడెం కొట్టాల వాసులు కృతజ్ఞతలు తెలిపారు.



# అంతర్రాష్ట్ర సైబర్ నేరస్తుడి అరెస్ట్

- **ఆరోగ్యశ్రీ పేరుతో ఆన్‌లైన్ మోసాలు**

**రాజన్న సిరిసిల్ల, ప్రజాస్వరం :**

ఆరోగ్యశ్రీ పేరుతో ఆన్ లైన్ మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర సైబర్ నేరస్తుడిని అరెస్టు చేసినట్లు సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా జమ్మలమడుగు కు చెందిన ముల్లుంటి సలీం మాలిక్ అనే వ్యక్తి ఢిల్లీకి చెందిన సత్యంతో కలిసి ఈజీ మనీ కి అలవాటు పడి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. సలీం మాలిక్ హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుండి ఆరోగ్యశ్రీ డబ్బులు వచ్చాయని బాధితులకు ఫోన్ ద్వారా తెలిపి, ఢిల్లీలో ఉన్న సత్యంకు కాన్ఫరెన్స్ కాల్ కలపగా అప్పటికే ఆన్లైన్ మార్కెటింగ్ ద్వారా షాపింగ్ చేసిన లింకులు సత్యం బాధితులకు పంపేవాడు. నమ్మి ఆ లింకును క్లిక్ చేయగానే బాధితుల ఖాతాలో నుండి డబ్బులు కట్ అయ్యేవి. దీనికి సహాయపడిన సలీం మాలిక్ సత్యం కొంత డబ్బులు పంపించేవాడు. జిల్లాలోని ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన రాజిరెడ్డి వీరి ద్వారా రూ.పదివేలు మోసపోయి ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి సూచనలతో కేసు నమోదు చేసిన ముస్తాబాద్ ఎస్సై గణేష్ దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా సైబర్ టీం ఆర్ఎస్ఐ జునైద్, సిబ్బంది కిట్టు, గంగారెడ్డి, ముస్తాబాద్ కానిస్టేబుల్ కాసిం ప్రత్యేక టీమ్ గా ఏర్పడి సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో బుధవారం నిందితుడు సలీం మాలిక్ ను అరెస్ట్ చేసినట్లు, ఈ కేసులో మరో నిందితుడు సత్యం పరారీలో ఉన్నాడని, అతి త్వరలో అతన్ని కూడా పట్టుకుంటామని డీఎస్పీ వెల్లడించారు. నిందితులపై తెలుగు రాష్ట్రాల్లో 79 ఫిర్యాదులు ఉన్నాయని, సుమారు రూ.60 లక్షలకు పైగా ఆన్లైన్ మోసాలకు పాల్పడ్డారని ఆయన తెలిపారు.

# అక్కున చేర్చుకొని ఈ స్థానం కల్పించారు

**అచ్చంపేట, ప్రజాస్వరం :**

అచ్చంపేట ప్రజలు 2007లో ఒక కార్యకర్తగా వచ్చిన సందర్భం నుంచి నేటి వరకు నన్ను అక్కున చేర్చుకొని నాకు ఈ స్థానం కల్పించారని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఇటీవల జరిగిన పరిణామాల వల్ల, తర్వాత గత రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన అనంతరం బుధవారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో తన నివాసం వద్ద కార్యకర్తల సమావేశం అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా అచ్చంపేట పట్టణంలో రెండో స్థాయి పార్టీ క్యాడర్ అంతా కూడా వేరుగా సమావేశం ఏర్పాటు చేసుకోవడం అలాగే బాలరాజు అభిమానులు యువత బాలరాజు నివాసానికి చేరుకున్నారు. రాజీనామా విషయంలో పునరాలోచన చేయాలని అక్కడికి వచ్చిన 99% నాయకులు బాలరాజును కోరారు. భావోద్వేగంతో కొందరు ఉన్నట్టుండి రాజీనామా ప్రకటించిన విషయాన్ని జీర్ణించుకోలేక కంటతడి పెట్టారు.

**కష్టకాలంలో అండగా ఉండలే...**

అచ్చంపేటలో బీఆర్ఎస్ పార్టీ అంటే గువ్వల బాలరాజు అనే విధంగా అధినేత కేసీఆర్ ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని ఈ క్రమంలో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు మాత్రమే మంత్రి పదవిని ఆశించాను కానీ తదుపరి మంత్రి పదవి గురించి ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. 2024 శాసనసభ ఎన్నికల నాటి వరకు కూడా ఆ తదుపరి జరిగిన పరిణామాలలో కూడా ఏనాడు కూడా ఒకపక్క నా పైన హత్య చేసే కుట్రలు జరిగినా కూడా పార్టీ అధినేతలు ఆశించిన స్థాయిలో స్పందించలేదని అలాగే వెల్దండ వద్ద అరెస్టు చేసిన సమయంలో, కొండారెడ్డిపల్లి రైతు సాయి రెడ్డి చనిపోయిన సందర్భంగా ప్రతిపక్ష పాత్ర పార్టీ నాయకత్వం చొరవ చూపలేదని అనేక విషయాలు పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళితే వదిలేయాలని చెప్పడం లాంటి వ్యాఖ్యలు చేశారని బాలరాజు ఆరోపించారు. అధికార ప్రతిపక్ష పార్టీలు రెండు కూడా ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వాటిని ఆలోచించకుండా గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని జరగలేదు నిరూపించాలని ఇలాంటి చర్చలతో కాలయాపన దాటవేసే ధోరణితో ఉన్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు.అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ, కళాశాలలకు సంబంధించిన భూములు అన్యాక్రాంతం అవుతున్న విషయం పై నోరు ఇవ్వాలంటే పైనుండి పార్టీ ఎలాంటి ఆదేశాలు ఇవ్వదు.. దీనికి అంతటికి కారణం స్థానికంగా ఉన్న ఒక వర్గం అధికారపక్షం మొన్నటి ఎన్నికల ముందే ఒక నిర్ణయానికి రావడం వలన నన్ను ఓడించి ఆ భూములను కబ్జా చేస్తున్నారని బాలరాజు మండిపడ్డారు. మొయినాబాద్ ఫామ్ హౌస్ ఎమ్మెల్యేలను 100 కోట్లకు కొనుగోలు చేసే విషయంలో జరిగిన పరిణామం అంతా కూడా దైవంగా భావించే కేసీఆర్ ఆలోచన విధానం తోనే తన సూచనతో నా సొంత కారులో కొంతమంది నేతలను ఫామ్ హౌస్ కు తీసుకెళ్లానన్నారు. అది కోర్టు పరిధిలో ఉంది దాని గురించి లోతైన విషయాలు చర్చించడం భావ్యం కాదన్నారు. ఆ సందర్భంగా వందలాది ఫోన్లు నన్ను భయభ్రాంతులకు గురిచేసాయని ఆ క్రమంలో కొందరు వీడియో కాల్ చేసి కత్తితో నిన్ను చంపేస్తాం అని చెప్పిన విషయాన్ని పార్టీకి దృష్టికి తీసుకెళ్లిన సీరియస్ గా పట్టించుకోలేదన్నారు. అచ్చంపేట ప్రస్తుతానికి సాగునీరు అందించే ఉమామహేశ్వర ప్రాజెక్టు గత ఎన్నికల ముందు ప్రాజెక్టు పైలాన్ ప్రారంభానికి నాయకత్వాన్ని రమ్మని కోరితే ప్రాజెక్టు ఉంటేనే గెలుస్తావా లేకుంటే గెలవవా అంటూ రాలేదన్న విషయాన్ని గుర్తు చేశారు.

# భయాన్ని వీడినప్పుడే శక్తి సామర్థ్యాలు మెరుగవుతాయి

**మేడ్చల్ మల్కాజ్గిరి,ప్రజాస్వరం :**

విద్యార్థులు మనసులోని భయాన్ని బిడియాన్ని వదిలి తమ ఆలోచనలను అందరి ముందు చెప్పినప్పుడే వారి శక్తి సామర్థ్యాలు సృజనాత్మకత మెరుగవుతుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారులకు సూచించారు.మూడు చింతలపల్లి మండలంలోని జగ్గం గుడాలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటిస్తూ బోర్డుపై లెక్కలను బోధించారు గణితాన్ని అర్థం చేసుకొని ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకు సూచించారువసతి గృహం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు స్టోర్ రూమ్ ను వంటగదిని ఆహారాన్ని పరిశీలించారు. ఏ ఏ సబ్జెక్ట్ లు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తూన్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముడ్చింతలపల్లి ఎమ్మార్వో ప్రిన్సిపల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యం మెరుగుపర్చుకుంటే ఉపాధి అవకాశాలు

- **20 లక్షల ఉద్యోగాల కల్పనకు అందరం కష్టపడి పనిచేస్తున్నాం**
- **గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా గ్రామీణ యువత, మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**
- **సెప్టెంబర్ 1వ తేదీన నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభిస్తాం**
- **విజయవాడ నోవాటెల్ హోటల్ లో నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్ లో మంత్రి నారా లోకేష్**



**విజయవాడ, ప్రజాస్వరం :**

మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా భవిష్యత్ లో అద్భుతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయవాడ నోవాటెల్ హోటల్ లో "సోలార్, విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్ గా ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్తంగా నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్ కు మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఈ కాన్ఫరెన్స్ కేవలం దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేయడం, సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీని తీర్చిదిద్దడమే కాదు.. ప్రపంచ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేసే దిశగా ఈ కాన్ఫరెన్స్ ను నిర్వహించడం జరుగుతోంది. తద్వారా మన యువతకు ప్రఈ పంచవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు అందరం కష్టపడి పనిచేస్తున్నాం**

దేశంలో ఏ పార్టీ సాధించని విధంగా కూటమి ప్రభుత్వం 94శాతం స్ట్రైక్ రేట్ తో 164 సీట్లను కైవసం చేసుకోవడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇందుకోసం అందరం కష్టపడి పనిచేస్తున్నాం. ఒకే రాష్ట్రంఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. క్లస్టర్ విధానంలో పెట్టుబడులను ఆకర్షిస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. అనంతలో ఆటోమొబైల్, కర్నూలు రెన్యువబుల్ ఎనర్జీ, కడప, చిత్తూరును ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా, నెల్లూరులో ఎయిర్ కండిషనర్స్ వంటి స్పెషలైజ్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, గుంటూరు, కృష్ణాను క్యాంటమ్ వ్యాలీ హబ్ గా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను ఆక్వా హబ్ గా, ఉత్తరాంధ్రను ఫార్మా, డేటా సెంటర్, ఐటీ హబ్ గా, మెడికల్ డివైస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు చేస్తాం. ప్రతి వంద కి.మీలకు ఓ క్లస్టర్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో టాప్ 20 కంపెనీలను తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నాం. దీంతో పాటు నైపుణ్యం పెంపు, నవీన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

**సెప్టెంబర్ 1వ తేదీన నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభిస్తాం**

రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ప్రైవేటు సెక్టార్ తో నైపుణ్యం గల యువతను అనుసంధానించాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభించడం జరుగుతోంది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, సీడాప్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచవ్యాప్తంగా అనేక అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రం చొరవ తీసుకుని యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తాం. అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. నా ఛాలెంజ్ ను స్వీకరించి సుజ్లాన్ సంస్థ ఇప్పటికే 2 నైపుణ్య శిక్షణా కేంద్రాలను నిర్మించింది. అవి ఇప్పటికే పనిచేస్తున్నాయి.

**గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా యువతకు విస్తృత అవకాశాలు**

గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా మహిళలకు వారి గ్రామాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువగళం పాదయాత్ర సమయంలో అనంత జిల్లాలోని కియా యాన్సిలరీ యూనిట్స్ లో మహిళలు పనిచేయడం చూశాను. ఓ మహిళ నా వద్దకు వచ్చి నాతో పాటు నడిచారు. ఏం చేస్తున్నారని ఆ మహిళను ప్రశ్నించగా.. తాను కియా యాన్సిలరీ యూనిట్స్ లో పనిచేస్తున్నానని, గతంలో సాధారణ గృహిణిగా ఉన్న తాను ఇప్పుడు నెలకు రూ.40వేలు సంపాదిస్తూ కుటుంబానికి అండగా నిలిచానని గర్వంగా చెప్పారు. ఇప్పుడు కుటుంబంలో తనకు ఎంతో గౌరవం దక్కుతోందని చెప్పారు. ఒక్క కియా పరిశ్రమ వల్ల అనంతపురం జిల్లాలో వచ్చిన మార్పు ఇది. గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయి. అందుకే విండ్, సోలార్, రెన్యువబుల్, పంప్డ్ స్టోరేజీ, సీబీజీ ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై గౌరవ సీఎం చంద్రబాబు గారు చాలా పట్టుదలతో ఉన్నారు. దీనిని చాలా ప్రాముఖ్యతగా తీసుకున్నాం. ఇందుకోసం ప్రైవేటు సెక్టార్ తో కలిసి పనిచేస్తాం. ఓంక్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపిఎస్ఎస్ డిసి ఛైర్మెన్ బూరుగుపల్లి శేషారావు, NREDCAP వైస్ చైర్మెన్ కమలాకర్ బాబు, స్వనీతి ఇనీషియేటివ్ సీఈఓ రీత్వికా భట్టాచార్య పాల్గొన్నారు.



# వాణిజ్య విధానాల అమలు తీరుపై సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 06,ప్రజాస్వరం :**

రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానాల అమలు తీరుపై ఈ రోజు సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో, రాష్ట్రంలో వ్యాపార సౌలభ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో వివిధ సంస్కరణల అమలు స్థితిని ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ఈ సంస్కరణలను అమలు చేయడంలో తెలంగాణ నిరంతరం అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలలో ఒకటిగా ఉందని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, నియంత్రణ ప్రక్రియలను సరళీకృతం చేయడం ద్వారా మరింత రుగుదలకు గణనీయమైన అవకాశం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి ఈ ప్రయత్నాలు చాలా కీలకమని ఆయన అన్నారు.సంస్కరణల ఎజెండాను విజయవంతంగా అమలు చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రధాన కార్యదర్శి తెలిపారు. వివిధ సంస్కరణల అమలుపై కేంద్ర ప్రభుత్వం సూచించిన గడువును ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారిణి, టాస్క్ ఫోర్స్ సభ్యురాలు శ్రీమతి సుకృతి లిఖి సులభతర వాణిజ్య విధానంలో భాగంగా అమలు జరుగుతున్న సంస్కరణలలో రాష్ట్ర పనితీరును ప్రశంసించారు, సంస్కరణల అమలు చేయడంలో తెలంగాణ చాలా బాగా పనిచేస్తోందని అన్నారు. అయితే, రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి, దాని పెట్టుబడి ఆకర్షణను పెంచడానికి మరింత కృషి చేయవలసిన అవసరాన్ని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రాలు వ్యాపార సంస్కరణల అమలును కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని ఆమె తెలియజేశారు.కీలక విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు సమావేశానికి హాజరై, వారి వారి శాఖలు అమలు చేస్తున్న సంస్కరణలు గురించి సమావేశంలో వివరించారు.

# ఏసీబీకి పట్టుబడిన ఇరిగేషన్ సబ్ డివిజన్ ఏఈ

**మహబూబ్ నగర్, ప్రజాస్వరం :**

లంచం తీసుకుంటూ ఇరిగేషన్ సబ్ డివిజన్ 1 అధికారి బుధవారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. 150 గజాల ఒక స్థలానికి సంబంధించి వివిధ శాఖల ఎన్ఓసీ పొందేందుకు వీలుగా అవసరమైన అనుమతి పత్రాల కోసం ఆ స్థలం యజమాని ఇరిగేషన్ అధికారులను సంప్రదించాడు. అందుకుగాను ఇరిగేషన్ ఏఈ మహమ్మద్ ఫయాజ్ పని చేయకుండా కొర్రీలు వేశాడు. దీంతో యజమాని సంప్రదింపులు జరుపగా ఏఈ రూ.ఐదు వేలు డిమాండ్ చేశాడు. చివరకు రూ. మూడు వేలు ఇచ్చేందుకు అంగీకరించాడు.ఆ తర్వాత ఆ స్థలం యజమాని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ముందస్తు వ్యూహం మేరకు ఏసీబీ అధికారి సీహెచ్ బాలకృష్ణ వారి బృందం ఇంటి యజమాని కి తగిన సలహాలు సూచనలు చేసి ఒప్పందం గుర్తుంచుకున్నట్లు రూ.3000 ఇచ్చి పంపారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక బేకరీ లో ఇంటి స్థల యజమాని నుండి ఏఈ మూడు వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారం రోజులు తిరగకుండగానే భూత్పూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ కళ్యాణ లక్ష్మి దరఖాస్తు ఆమోదం కోసం 5000 డిమాండ్ చేసి ఏసీబీకి చిక్కిన ఘటన మరువకముందే.. ఇప్పుడు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ ఏసీబీకి చిక్కడం మహబూబ్ నగర్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.



# ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి

**హైదరాబాద్, ప్రజాస్వరం :**

తెలంగాణ జాతిపిత ప్రొపెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ శాసన సభ ప్రాంగణంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి , తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా జీవించిన మహోన్నత వ్యక్తి ప్రొపెసర్ జయశంకర్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే త్యాగం చేసారని వివరించారు. మన నీళ్లు మనకు, మన ఉద్యోగాలు మనకు అని గర్జించిన ధీశాలి ఆయన అని తెలిపారు. తెలంగాణ ఆవశ్యకతను యువతకు అర్థం అయ్యేలా రచనలు చేసి , రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిగా నిలిచారని చెప్పారు. జయశంకర్ జీవితం నేటి యువతకు ఆదర్శమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వారి సేవలను గుర్తించి, వారి పేరుని భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ యూనివర్సిటికీ పెట్టి గౌరవించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహాచార్యులు , శాసన సభ, శాసన మండలి ఉద్యోగులు , చైర్మన్ పేషీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



MOVIE TIME
ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
07.08.2025
గురువారం | మెదక్
www.prajaswaramdaily.com




# బ్యాడ్ గర్ల్స్ సినిమాలో రేణూ దేశాయ్

**మున్నా ధులిపూడి దర్శకత్వంలో 'బ్యాడ్ గాళ్స్' సినిమా**
**అంచల్ గౌడ్, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ లీడ్ రోల్స్**
**అమ్మాయిలను ధైర్యంతో పెంచాలనే సందేశంతో 'బ్యాడ్ గాళ్స్**

'30 రోజుల్లో ప్రేమించడం ఎలా' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న డైరెక్టర్ మున్నా ధులిపూడి నుంచి వస్తున్న మరో చిత్రం 'బ్యాడ్ గాళ్స్'. 'కానీ చాలా మంచోళ్లు' అనేది ట్యాగ్ లైన్. అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రంలో రోహన్ సూర్య, మొయిన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై శశిధర్ నల్లా, ఎమ్మాడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ లిరిసిస్ట్ చంద్రబోస్ సాహిత్యం అందిస్తున్న ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం టైటిల్ మోషన్ పోస్టర్‌ను ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించిన గ్రాండ్ ప్రెస్‌మీట్‌లో దర్శకులు చందూ మొండేటి, శివ నిర్వాణ, కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొని రివీల్ చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మున్నా మాట్లాడుతూ..''నేను ఒకరోజు ఉదయం 4 గంటలకు హైదరాబాద్‌లో రోడ్డుపై లిఫ్ట్ కోసం వెయిట్ చేస్తుంటే ఒక అమ్మాయి బండి ఆపి చార్మినర్ దగ్గరకు వెళ్లి చాయ్ తాగుదామా అని అడిగింది. తను పెళ్లి తర్వాత ఫ్రీడం ఉండదని అలా లాస్ట్ రోజు ఎంజాయ్ చేయడానికి వచ్చానని చెప్పింది. అమ్మాయిలకు పెళ్లి ముందు ఉండే ఫ్రీడం పెళ్లి తర్వాత ఉండదు. అలాంటి చాలా మంది కథల స్ఫూర్తితో ఈ సినిమా తీశా. ఈ కథను ఐదారుగురు పెద్ద నిర్మాతలకు చెప్పాను. కొత్త అమ్మాయిలతో మార్కెట్ అవుతుందా అని అడిగారు. అందుకే నేను, నా క్లాస్‌మేట్స్ డబ్బులు పెట్టి ఈ సినిమా తీశాం. బాగా చదువుకున్నవాళ్ల కథ ఇది. అమ్మాయిలను పేరెంట్స్ భయంతో పెంచుతాం. అమ్మాయిలను భయంతో కాదు ధైర్యంతో పెంచాలి అని చెప్పే కథ ఇది. అమ్మాయిలను అమ్మోరులా పెంచాలి. స్కూల్లో అమ్మాయిలను తమను తాము కాపాడుకునే సెల్ఫ్ డిఫెన్స్ ఒక సబ్జెక్ట్‌లా పెట్టాలి. మా మూవీ టీమ్ నుంచి అన్ని రాష్ట్రాల సీఎంలకు, కేంద్రప్రభుత్వానికి రిక్వెస్ట్ చేస్తున్నా. ఈ నలుగురు అమ్మాయిలను లైఫ్‌లో మర్చిపోలేను. రేణూ దేశాయ్ గారు ఇందులో ఒక మంచి క్యారెక్టర్ చేశారు. నెక్స్ ఈవెంట్స్‌లో ఆమె పాల్గొంటారు'' అని అన్నారు.



# బెట్టింగ్ యాప్ అనకండి నేను గేమింగ్ యాప్ ప్రమోట్ చేశా!

**విజయ్ దేవరకొండ ఈడీ విచారణ**
**విచారణలో A23 యాప్ గేమింగ్ యాప్‌గా స్పష్టీకరణ**
**బెట్టింగ్‌తో సంబంధం లేదని వెల్లడి**


హీరో విజయ్ దేవరకొండ బెట్టింగ్ యాప్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణను ఎదుర్కొన్నారు. ఈ కేసులో తన పేరు రావడంతో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరైన విజయ్, తాను ప్రమోట్ చేసిన A23 యాప్‌కు సంబంధించి సమగ్ర సమాచారం అందించి, తన వైఖరిని మీడియాకి స్పష్టం చేశారు. విజయ్ దేవరకొండ ఈడీ విచారణలో బెట్టింగ్ యాప్స్ మరియు గేమింగ్ యాప్స్ మధ్య తేడాను స్పష్టంగా వివరించారు. దేశంలో ఈ రెండు రకాల యాప్స్ వేర్వేరు స్వభావం కలిగి ఉన్నాయని, తాను ప్రమోట్ చేసిన A23 యాప్ ఒక గేమింగ్ యాప్ అని ఆయన తెలిపారు. బెట్టింగ్ యాప్స్‌కు, గేమింగ్ యాప్స్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన నొక్కి చెప్పారు. గేమింగ్ యాప్స్ భారతదేశంలోని చాలా రాష్ట్రాల్లో చట్టబద్ధంగా గుర్తింపు పొందాయని, వీటికి GST, టాక్స్, అనుమతులు, రిజిస్ట్రేషన్‌లు వంటి చట్టపరమైన అవసరాలు ఉంటాయని విజయ్ వెల్లడించారు. ఈ గేమింగ్ యాప్స్ IPL, కబడ్డీ, వాలీబాల్ వంటి క్రీడలకు స్పాన్సర్‌షిప్‌లు అందిస్తున్నాయని, ఇది వాటి చట్టబద్ధతను సూచిస్తుందని ఆయన పేర్కొన్నారు. విజయ్ దేవరకొండ తాను ప్రమోట్ చేసిన A23 యాప్ తెలంగాణలో ఓపెన్ కాదని, ఇది కేవలం చట్టబద్ధంగా అనుమతించబడిన రాష్ట్రాల్లోనే పనిచేస్తుందని స్పష్టం చేశారు. A23 ఒక స్కిల్‌బేస్డ్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌గా, రమ్మీ వంటి గేమ్‌లను అందిస్తుందని, ఇది సుప్రీంకోర్టు గుర్తింపు పొందిన స్కిల్ ఆధారిత గేమ్‌గా ఉందని ఆయన తెలిపారు. విచారణ సందర్భంగా విజయ్ దేవరకొండ తన బ్యాంక్ లావాదేవీల వివరాలను, A23 యాప్‌తో చేసుకున్న కాంట్రాక్ట్ వివరాలను, లీగల్‌గా తీసుకున్న అమౌంట్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఈడీకి సమర్పించారు. తాను కేవలం చట్టబద్ధమైన గేమింగ్ యాప్స్‌ను మాత్రమే ప్రమోట్ చేశానని, అన్ని లావాదేవీలు పారదర్శకంగా ఉన్నాయని ఆయన చెప్పారు.



# అంబాసిడర్‌గా... సారా

అందం, తెలివి, అణుకువ వీటన్నింటినీ మించిన సేవాగుణం... సారా తెందుల్కర్ సొంతం. ఇవే ఆమెకు ఇన్‌స్టాలో కోట్ల ఫాలోయర్లను సంపాదించి పెట్టాయి. ఆస్ట్రేలియా పర్యటక రంగం చేస్తోన్న క్యాంపెయిన్‌కి... భారత్ తరపున బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించే అవకాశాన్నీ దక్కించుకునేలా చేశాయి. అమ్మాయిలంతా పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్)ను చూసి భయపడుతోంటే... తను పీసీఓఎస్ వారియర్‌నని చెప్పడమే కాదు, దాన్నుంచి బయటపడటానికి తీసుకున్న జాగ్రత్తలేంటో పలు వేదికల మీద పంచుకుందామె. దాంతో దిగ్గజ క్రికెటర్ సచిన్ తెందుల్కర్ కూతురుగానే కాకుండా... తనకంటూ ప్రత్యేక గుర్తింపుని తెచ్చుకుంది సారా. అది మొదలు... పలు జాతీయ, అంతర్జాతీయ స్కిన్‌కేర్ బ్రాండ్‌లకు మోడల్‌గా వ్యవహరించిందామె. క్లినికల్ అండ్ పబ్లిక్ హెల్త్ న్యూట్రిషన్‌లో పట్టా పొందింది సారా.ఇటీవల సచిన్ తెందుల్కర్ ఫౌండేషన్‌కు డైరెక్టర్‌గా బాధ్యతలనూ తీసుకుంది. 1.1 లక్షలమంది పేద పిల్లలకు క్రీడలు, ఆరోగ్యం, విద్య సంబంధిత విషయాల్లో ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సహాయపడిందీ సంస్థ. 'అమ్మానాన్నల సేవా దృక్పథాన్ని కొనసాగించి, విస్తరించడమే నా లక్ష్య'మనే సారా... మాతాశిశు ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం లాంటి విషయాల్లోనూ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ పనులన్నింటితో యువతలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ఆ క్రేజ్‌ను చూసే... కొన్ని మిలియన్లు ఖర్చుపెట్టి చేస్తోన్న 'కమ్ అండ్ సే జీడే (గుడ్ డే) క్యాంపెయిన్'కి ఆమెను ఎంపిక చేసుకుంది ఆస్ట్రేలియా. టీవీ, యూట్యూబ్, డిజిటల్ పోస్టర్ల సహాయంతో అక్కడి అందాలకి ప్రచారకర్తగా వ్యవహరిస్తుంది సారా. సిడ్నీ, మెల్‌బోర్న్, గ్రేట్ బారియర్ రీఫ్ లాంటి ప్రముఖ ప్రాంతాల గురించి వివరించే కార్యక్రమాల్లోనూ పాల్గొంటుంది. మొత్తమ్మీద ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వేదికగా తన అనుభవాల్ని పంచుకుని, అక్కడి పర్యటక రంగాన్ని ఎక్స్‌ప్లోర్ చేస్తుంది మన సారా.

# సెట్‌లో నటిని బెదిరించిన సల్మాన్



బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ తరచూ సెట్స్‌లో తన యాసతో, సరదా చేష్టలతో టీమ్‌ను నవ్విస్తూ ఉంటారు. కానీ కొన్ని సరదాలు కొంచెం ఘోరంగా మారే అవకాశం కూడా ఉంది. అలాంటి ఒక ఆసక్తికర సంఘటన గురించి తాజాగా నటి ఇందిరా కృష్ణన్ వెల్లడించారు. ప్రస్తుతం నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న 'రామాయణ్' సినిమాలో నటిస్తున్న ఆమె, 2003లో సల్మాన్‌తో చేసిన సినిమా 'తేరే నామ్' షూటింగ్ రోజులను గుర్తు చేసుకుంటూ ఓ ఆసక్తికర సంఘటన పంచుకున్నారు.ఒక సన్నివేశంలో సల్మాన్‌కి చెంపదెబ్బ కొట్టాల్సి రాగా... అందులో నిజంగానే కొట్టడం అంటే అంత ఈజీ కాదు కదా. ఇక్కడ ఇందిరా విషయంలో కూడా అదే జరిగింది. షూట్‌కు ముందు "నువ్వు నన్ను కొడితే, ఏదైనా జరగొచ్చు. చూసుకో!" అంటూ సల్మాన్ తనదైన స్టైల్లో హెచ్చరించారట. దీనితో ఇందిరాకి ఒకింత భయం వేయడం మొదలైంది. అంతటితో ఆగలేదు, తన బాడీగార్డ్‌ను కూడా ఆటలోకి దింపి, నటిని మరింత భయపెట్టారు సల్మాన్. "మీడియా వాళ్ళు వచ్చారు మేడం.. మీరు వెళ్లిపోండి.. మీరు భాయ్‌ని కొట్టారు కాబట్టి ఈ సంఘటన పెద్దదవుతుంది" అని బాడీగార్డ్ చెబుతుండగా నిజంగానే మీడియా గుంపు అక్కడ ఉండడంతో, ఇందిరా భయంతో కన్నీళ్ళు పెట్టుకుందట. దాదాపు ఒక గంట పాటు ఈ డ్రామా నడిచాక, చివరకు సల్మాన్ వచ్చి, ఇది కేవలం సరదా ఆమాత్రమేనని చెప్పడంతో ఆమె ఊపిరి పీల్చుకున్నారట. ప్రజంట్ ఆమె మాటలు వైరల్ అవుతుండటంతో సల్మాన్ ఫ్యాన్స్ హాస్యం వ్యక్తం చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999